క్లుప్తంగా

వేణుగోపాలస్వామికి విశేష పూజలు


స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

జి.సిగడాం: మండలంలోని సంతవురిటిలో వేణుగోపాల స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు వ్రతాలు ఆచరించారు.

పన్నాలకు పురస్కారం


బొప్పన ఆత్మీయ పురస్కారం అందుకుంటున్న పన్నాల నరసింహమూర్తి

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షుడు పన్నాల నరసింహమూర్తిని ఆదివారం 'బొప్పన ఆత్మీయ పురస్కారం'తో సత్కరించారు. అనకాపల్లి జార్జి క్లబ్‌లో మాజీ శాసన సభ్యుడు పీలా గోవిందరావు, కళావిపంచి, తెలుగు డ్రామా(హైదరాబాద్) సంయుక్త నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో ఈ సత్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు పన్నాలను అభినందించారు.

భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలు


పూజలు చేస్తున్న మహిళలు

శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి తీరంలోని బాలత్రిపుర కాలభైరవపీఠం దేవాలయంలో కాలభైరవ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం రాహుకాల పూజలు నిర్వహించారు. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో మహిళలు శ్రీచక్రంపై దీపాలు వెలిగించి యంత్ర పూజలు చేశారు.

వేడుకగా 'దధి మధనం'


కవ్వం చిలుకుతున్న భక్తురాలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని కోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గొల్లబామ దధి మధనం (పెరుగు చిలుకుట) కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు బంకుపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో పెరుగు చిలికే కుండను అలంకరించారు. చిన్నారులు గోపికల వేషధారణలతో అలరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న వైద్యులు

జి.సిగడాం: వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విశాఖకు చెందిన డాక్టర్ సీతరాంప్రసాద్‌బాబు అన్నారు. ఆదివారం సంతవురిటి, జి.సిగడాం బీసీ వసతి గృహాల విద్యార్థులకు వైద్యం, విద్యకు సంబంధించి సలహాలు, సూచనలు అందించారు. పలువురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గుంటుకు ప్రభాకరరావు, లోలుగు నూకరాజు, జెడ్పీ హైస్కూల్ టీచర్ మాడుగుల భారతి తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడి చెత్త అక్కడే!


జీటీ రోడ్డులో చెత్తను చిందరవందర చేస్తున్న పశువులు, కుక్కలు

- రహదారులపైనే చెత్తను పారబోస్తున్న కొందరు దుకాణదారులు
- దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు
- పేరుకుపోతున్న చెత్తతో నగరవాసులకు తప్పని పాట్లు

శ్రీకాకుళం: నగరంలోని ప్రధాన రహదారులు చెత్తాచెదారాలతో నిండిపోతున్నాయి. క్రిస్మస్, సంక్రాంతి సీజన్ కావడంతో వస్త్రాలు, ఇతర వస్తువుల కొనుగోలుకు నగరానికి పెద్ద సంఖ్యలో జనం వస్తున్నారు. ఈ సమయంలో వ్యాపారం కూడా పెద్ద ఎత్తున జరుగుతుంటుంది. అయితే కొందరు దుకాణదారులు రాత్రి వేళల్లో ప్యాకింగ్ మెటీరియల్ తదితర వస్తువులను రోడ్డుపైనే పడేస్తున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఉదయం 9 గంటల్లోగా ప్రధాన రహదారుల్లో పారిశుద్ధ్య పనులను పూర్తి చేస్తున్నారు. అటుతర్వాత వేసిన చెత్తను మరుసటి రోజు వరకు అలానే ఉండిపోయే పరిస్థితి నెలకొంటోంది. ఈ చెత్తలో పందులు, పశువులు, కుక్కలు చొరబడి చిందరవందర చేయడంతో ఆ ప్రాంతం కంపుకొడుతోంది. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేని వర్షం కురవడంతో దుర్గంధం వెదజల్లి దోమలకు, క్రిమికీటకాలకు ఇవి నిలయాలుగా తయారయ్యాయి. శనివారం తర్వాత పరిస్థితి మరింత ఘోరంగా మారింది. శనివారం ఉదయం పారిశుద్ధ్య పనులు పూర్తయిన తర్వాత ఆదివారం సెలవుకావడంతో మరలా సోమవారం మాత్రమే పారిశుద్ధ్య పనులు జరుగుతాయి. ఈ కారణంగా ప్రధాన రహదారులన్నీ చెత్తతో గుట్టలుగా పేరుకుపోయాయి. ఆయా ప్రాంతాల్లో చెత్తను ఎవరు పడవేస్తున్నారన్నది మున్సిపల్ యంత్రాంగానికి తెలిసినా హెచ్చరికలు జారీ చేయకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే అంటువ్యాధులు ప్రబలయ్యే ప్రమాదాలు కూడా లేకపోలేదు. అధికారులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోని ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు జరిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

రెండు పూటలా పారిశుద్ధ్య పనులు..

నగరంలో సోమవారం నుంచి ఉదయంతో పాటు రాత్రి వేళల్లో కూడా పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. సమస్యను కొద్ది రోజుల క్రితమే గుర్తించాం. షాపు యజమానులకు కూడా ఇప్పటికే హెచ్చరించాం. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం.
– డాక్టర్ పి.సుధీర్‌కుమార్, ఆరోగ్యాధికారి, శ్రీకాకుళం నగరపాలక సంస్థ

కాలభైరవస్వామికి పూజలు



బలగ నాగావళి తీరంలోని బాల త్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో ఆదివారం స్వర్ణాకర్షణ కాల భైరవస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ గురూజీ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, హారతులు నిర్వహించి అలంకరించారు. అనంతరం గోపూజ, నిత్యాన్నదానం జరిగింది.
– శ్రీకాకుళం కల్చరల్

రక్తదానానికి స్పందన



నగరంలోని జి.టి.రోడ్డులో ఉన్న జామియా మసీదులో ఏపీపీఐఎఫ్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, మసీదు ప్రెసిడెంట్ ఖాన్ ప్రారంభించారు. 72 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఏపీపీఐఎఫ్ మూడు జిల్లాల కన్వీనర్ అబ్దుల్ కలామ్, సలీమ్, ముజీబ్, హాజీ షానవాజ్, హాజీ అల్లీజాన్, అమీరుల్లా బేగ్, సలీమ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.
– శ్రీకాకుళం కల్చరల్

దారిపొడవునా గోతులే..



సంత సీతారాంపురం నుంచి కొయ్యాం గ్రామానికి వెళ్లే రోడ్డు గోతులమయంగా మారింది. వర్షపు నీరు గోతుల్లో నిలిచిపోవడంతో రాకపోకలకు వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – ఎచ్చెర్ల

ఆదినారాయణ మాస్టారుకు సత్కారం


మాస్టారును సన్మానిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయ సంక్షేమ సంఘ ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: పాఠశాల విద్యాభివృద్ధికి, విద్యార్థుల ఎదుగుదలకు విశ్రాంత హిందీ ఉపాధ్యాయుడు డాక్టర ముద్దాడ ఆదినారాయణ మాస్టారు చేసిన సేవలు ఎనలేనివని విశ్రాంత ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం కన్వీనర్ దొంతం పార్వతీశం పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం నుంచి 2022 సెప్టెంబర్ 5న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతోపాటు ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న నేపథ్యంలో ఆయన్ను ఆదివారం శ్రీకాకుళంలోని సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు పురస్కారాలు, అవార్డులు ఎనలేని గౌరవాన్ని తీసుకొస్తాయని పలువురు విశ్రాంత టీచర్లు అభిప్రాయపడ్డారు. తన సేవలను మెచ్చి ఇంతటి గౌరవాన్ని అందించి సత్కరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆదినారాయణ తెలిపారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు రామమహంతి మోహనరావు, బి.సుబ్రహ్మణ్యం, కె.అప్పారావు, బి.రాజారావు, రఘుపాత్రుని రామారావు, పి.నీలకంఠరావు, వైకుంఠం, జీవరత్నంనాయుడు, సింహాచలం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కలపకు మద్దతు ధర పెంచాలి


మాట్లాడుతున్న సరుగుడు, నీలగిరి యూనియన్ రైతులు

ఎచ్చెర్ల క్యాంపస్: జిల్లాలో విస్తారంగా సాగుచేస్తున్న సరుగుడు, నీలగిరి కలపకు మద్దతు ధర పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా సరుగుడు, నీలగిరి సాగు రైతుల సంఘం అధ్యక్షుడు బస్వా గురుమూర్తి రెడ్డి డిమాండ్ చేశారు. కింతలిమిల్లు సమీపంలో ఆదివారంలో వారు విలేకరులతో మాట్లాడుతూ టన్ను నీలగిరి, సరుగుడును నాణ్యత బట్టి రూ.10200కు కొనేవారని, ప్రస్తుతం పేపర్ కంపెనీలు ఒక్కసారిగా రూ. 2 వేలు ధర తగ్గించి రూ.8200కు కొనుగోలు చేస్తున్నాయని చెప్పారు. ఎకరాలో నాలుగేళ్ల సాగు చేస్తే రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల ఆదాయం వస్తుందని, ప్రస్తుతం పెట్టుబడులు పోగా కనీసం మద్దతు ధర రావటం లేదన్నారు. ప్రభుత్వ స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గాలి వెంకటరెడ్డి, రాంబాబు, కృష్ణ, సింహాచలం, గురువులు, పూర్ణ, బగ్గ శ్రీను, గోవింద, అసిరినాయుడు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆసరా సేవలు భేష్


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: వినియోగదారుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న సంస్థల్లో ఆసరా సంస్థ అగ్ర స్థానంలో నిలుస్తుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జి.సూర్యప్రకాశరావు కొనియాడారు. ఇటీవల బెంగళూరు జాతీయ సదస్సుకు వెళ్లి ఎక్సెలెన్స్ అవార్డ్ సాధించిన ఆసరా బృందానికి శ్రీకాకుళంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24న శ్రీకాకుళం బాపూజీ కళామందిర్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని, జిల్లా వ్యాప్తంగా ఉన్న వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘాలు వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆసరా సంస్థ జిల్లా బాధ్యులు, సీనియర్ న్యాయవాది గేదెల ఇందిరాప్రసాద్‌ను జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సత్కరించారు. కార్యక్రమంలో ఆసరా సంస్థ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

బృందావనంలో భజన

గార: మండలంలోని జొన్నలపాడు కాలనీ సమీపంలోని బృందావనంలో ఆదివారం బహుళ అష్టమి సందర్భంగా సతివాడ గ్రామానికి చెందిన సత్య సాయి భజన మండలి సభ్యులు నామసంకీర్తన నిర్వహించారు. అంతకుముందు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చౌదరి దుర్గారావు, సింహాద్రి శ్రీనివాసరావు, చౌదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'స్కౌట్స్'తో విద్యార్థుల్లో నైతిక విలువలు


శిక్షణా తీరును వివరిస్తున్న జి.రాజేంద్రప్రసాద్

శ్రీకాకుళం న్యూకాలనీ: భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.తిరుమల చైతన్య తెలిపారు. శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల రోడ్‌లోని సంస్థ కార్యాలయంలో జిల్లాలోని వివిధ స్కౌట్స్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లకు నిర్వహించిన వారం రోజుల శిక్షణా శిబిరాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్ కార్యక్రమాలను ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి ఆర్. విజయకుమారి, భారత స్కౌట్స్ అండ్ గైడ్ జిల్లా కార్యదర్శి జి.రాజేంద్రప్రసాద్, సంయుక్త ఎం.వాగ్దేవి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ పి. జగన్మోహనరావు, విద్యా, సామాజిక వేత్త నిక్కు అప్పన్న, బి.మల్లేశ్వరరావు, డీఎల్ నారాయణ, బి.శివనాగిరెడ్డి, కె.దుర్గానాగేశ్వరరావు, పి.సుశీల, జి.బుజ్జిబాబు, రాజేశ్వరి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ కేరల్స్ వేడుక


ర్యాలీగా వెళ్తున్న క్రైస్తవులు



ప్రత్యేక వాహనంలో చిన్నారుల సందడి



గీతాలను ఆలపిస్తున్న మహిళలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని డగ్లస్ హైస్కూల్ ఆవరణలో ఉన్న కీస్టోన్ చర్చి పాస్టర్ జోయల్ శ్యామ్ గోడి ఆధ్వర్యంలో క్రిస్మస్ కేరల్స్ వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. యువకులు నృత్యాలు చేస్తూ భక్తి గీతాలు ఆలపిస్తూ ర్యాలీగా తరలివెళ్లారు. చిన్నారులు శాంతాక్లజ్ వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో విశ్వనాథ, లిడియా గోడి, విజయ్‌కుమార్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా, మహిళా కళాశాల రోడ్డులోని క్రిస్టియన్ వర్షిప్ కేంద్రంలో మ్యూజిక్ క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. పాస్టర్ జోసెఫ్ డానియల్ గోడి క్రీస్తు సందేశం అందించారు. అనంతరం చిన్నారులు క్రీస్తు గీతాలను పాడుతూ నృత్యాలు చేశారు.

రామానుజన్ సేవలు చిరస్మరణీయం

గణితశాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ కృషి వెలకట్టలేనిదని పలువురు వక్తలు కొనియాడారు. శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో గణితశాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మ్యాథ్స్ డేని పురస్కరించుకుని రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.
– సాక్షి నెట్‌వర్క్


శ్రీకాకుళం న్యూకాలనీ: సిక్కోలు గణిత ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థినికి సైకిల్‌ను బహుమతిగా అందజేస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్


శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం జీడీసీ (మెన్) కళాశాలలో రామానుజన్ చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ, అధ్యాపకులు


శ్రీకాకుళం న్యూకాలనీ: హయాతీనగరంలోని ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ బాలికల పాఠశాలలో మ్యాథ్స్ దే వేడుకల్లో ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి, సిబ్బంది


శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో మ్యాథ్స్ దే వేడుకల్లో ప్రిన్సిపాల్ కె.శివశంకర్, అధ్యాపకులు, విద్యార్థినులు


శ్రీకాకుళం న్యూకాలనీ: విశాఖ స్కూల్‌లో మాథ్స్‌డే వేడుకల్లో చైర్మన్ డాక్టర్ మధుసూదన్, హెచ్‌ఎం, టీచర్లు



శ్రీకాకుళం న్యూకాలనీ: గీతం కాలేజ్‌లో మ్యాథ్స్ దే వేడుకల్లో ప్రిన్సిపాల్ ఎల్.రమేష్, గణిత అవధాని మద్దు తిరుపతిరావు, లెక్చరర్లు


ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరంలో గణిత ఉపాధ్యాయుడు రామారావును సన్మానిస్తున్న గరుడ యూత్


ఎచ్చెర్ల: లావేరు గ్రంథాలయంలో రామానుజం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న లైబ్రేరియన్ శ్రీనివాసరావు


జి సిగడాం: జాడ ప్రాథమికోన్నత పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న హెచ్‌ఎం బెవర రామునాయుడు

వరి రైతులకు పరిహారం చెల్లించాలి


గార: వమరవల్లిలో వరి పనలను ఒడ్డుకు చేరుస్తున్న మహిళా రైతు

ఎచ్చెర్ల/గార/ఎచ్చెర్ల క్యాంపస్/జి.సిగడాం: ఎడతెరిపిలేని వర్షాలకు వరి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం, రైతు సంఘం నాయకులు పి.తేజేశ్వరరావు, మోహనరావు, ఎస్.వి.రమణ తదితరులు డిమాండ్ చేశారు. ఆదివారం లావేరు మండలం కొత్తకోటలో తడిచిన వరి పనలను పరిశీలించారు. మొలకలు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కోరారు.


ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం సమీపంలో పొలాల్లో వరి కుప్పలు


కొత్తకోటలో వరి పనలను పరిశీలిస్తున్న నాయకులు, రైతులు


జి.సిగడాంలో నేలకొరిగిన మొక్కజొన్న పంట

లోకహితం.. విదురుడి అభిమతం

శ్రీకాకుళం కల్చరల్: మహాభారతంలో విదురుడు ధర్మజ్ఞుడని ఇప్పిలి రామకృష్ణ అన్నారు. నగరంలోని ఉపనిష్మందిరంలో ఆదివారం 'విదురనీతి' అనే అంశంపై ప్రసంగించారు. విదురుడు రాజ్యపాలనలో శాస్త్ర సమ్మతమైన సలహాలను ఇస్తూ నీతివంతంగా, లోక హితంగా, అందరి శ్రేయస్సుకోసం చెప్పేవాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో పతంజలి శాస్త్రి, కోమలరావు, గుంటుకు విశ్వేశ్వరరావు, మందుల మోహనరావు, పెద్ది ఈశ్వరరావు, పుష్ప, సరస్వతి, కృష్ణవేణి, లక్ష్మీ, కామేశ్వరరావు, బాబూరావు పాల్గొన్నారు.


రామకృష్ణను సత్కరిస్తున్న మందిరం సభ్యులు